
# రూపాయి ఖర్చు లేకుండా రోగాలను తరిమికొట్టండి



మన ఆరోగ్యాన్ని సంరక్షించడానికి, అనారోగ్యాల నుండి దూరంగా ఉండటానికి సరైన ఆహారాలనే తీసుకోవడం ఎంతో ముఖ్యం. పండ్లు, కూరగాయలు, వంటింట్లో ఉండే సహజ పదార్థాలు మన శరీరానికి విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు అందించడమే కాకుండా.. కొన్ని ఆహార పదార్థాలు సహజ యాంటీబయోటిక్స్ గా కూడా పనిచేస్తాయి. ఇవి మన ఆరోగ్యాన్ని కాపాడడంలో బ్యాక్టీరియాలు, వైరస్లు, ఫంగస్ వంటి సూక్ష్మజీవులను నిర్మూలించడంలో సహాయపడతాయి.వంటింట్లో ప్రతి రోజూ ఉపయోగించే ప్రధాన పదార్థం ఉప్పు. గొంతు సంబంధిత ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఉప్పు నీటితో గార్గిల్ చేయడం వల్ల గొంతులో ఉన్న బ్యాక్టీరియా తొలగించి గొంతు సమస్యలు తగ్గుతాయి. ముక్కు, గొంతు సమస్యలు కలిగితే ఉప్పు నీరును బాగా పుక్కిలించడం వల్ల ఉపశమనం పొందవచ్చు. తులసి ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. ఈ ఆకులలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. తాజా తులసి ఆకులను నమిలితే శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అదనంగా తులసి ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. రోజువారీ జీవన విధానంలో తులసి ఆకులను తమ ఆహారంలో చేర్చడం ఆరోగ్యానికి మంచిది. నిమ్మరసంలో విటమిన్ జ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచే సహజ శక్తి కలిగివుంది. నిమ్మరసం తాగడం వల్ల శరీరాన్ని డీటాక్స్ చేయవచ్చు.. తద్వారా మనం ఆరోగ్యంగా ఉంటాము. ఈ నీటిని తాగడం వల్ల శరీరంలో మిగిలిపోయే హానికరమైన టాక్సిన్స్ బయటకు తొలగిపోవడమే కాదు.. రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి కూడా ఇది సహాయపడుతుంది.అల్లం అనేది వంటింట్లో చాలా ఉపయోగకరమైన పదార్థం. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. ఇది జీర్ణ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే అల్లం రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణ వ్యవస్థను బలపరుస్తుంది. అల్లం వాడటం వల్ల జీర్ణక్రియ కూడా సులభం అవుతుంది. తేనె గొంతు నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని గాయాలను త్వరగా మానిపించడంలో కూడా బాగా పనిచేస్తుంది. తేనెలో ఎన్నో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. వీటితో మన శరీరంలోని ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. అదనంగా తేనె శరీరంలోని ఇమ్యూనిటీ వ్యవస్థను పెంచడానికి కూడా సహాయపడుతుంది. ఉల్లిపాయలు సహజ యాంటీబయోటిక్స్ గా పనిచేస్తాయి. వీటిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను సర్వింగ్ సమయంలో ఆహారంలో చేర్చడం ద్వారా శ్వాస సంబంధిత సమస్యలు, వాపు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వంటకాల్లో ఉల్లిపాయలను చేర్చడం ఆరోగ్యానికి మంచిది.

# ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?



ఆపిల్ ఆరోగ్యానికి మంచిదన్నది అందరికీ తెలిసిన సంగతే. అయితే ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగొచ్చా లేదా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇది శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవాలి. ఆపిల్ తినడం అనేది చాలా మందికి ఆరోగ్యానికి మంచిది అని తెలిసిన విషయం. ఆపిల్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే పండ్లను తినేటప్పుడు వాటితో పాటు నీళ్లు తాగడం గురించి చాలా మంది అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు.ఈ విషయంపై కొంతమంది మనసులో సందేహాలు ఉంటే మరి కొంతమంది కొద్ది గంటల తర్వాత నీళ్లు తాగడం మంచిది అని అనుకుంటారు. అయితే ఆపిల్ తిన్న తర్వాత నీళు తాగడం వల్ల ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో తెలుసుకోవడం అవసరం. ఆపిల్ తిన్న తర్వాత నీళ్లు తాగడం శరీరానికి మేలేమో.. కానీ ఇది జీర్ణక్రియను నెమ్మదిగా చేసే ప్రభావం చూపిస్తుంది. ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగితే.. జీర్ణక్రియకు సంబంధించిన ఎంజైమ్ల ప్రభావం తగ్గిపోతుంది. ఈ కారణంగా జీర్ణక్రియ స్లోగా అవుతుంది కాబట్టి ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది కొంతమందికి అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఆపిల్ తినాలనుకుంటే కొన్ని సమయాలను పరిగణలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ఆపిల్ తినే ముందు నీళ్లు తాగడం కూడా శరీరానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే అల్పాహారం తర్వాత ఆపిల్ తినడం మంచిది. ఆపిల్ తిన్న తర్వాత కనీసం అరగంట నుండి ఒక గంట వరకు నీళ్లు తాగకుండా ఉండటం ఉత్తమం. దీని వల్ల ఆపిల్‌లోని పోషకాలు శరీరానికి బాగా గ్రహించబడతాయి.ఆపిల్ తినడానికి ముందు నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ సజావుగా జరగదు. ఆపిల్ తిన్న తర్వాత శరీరంలో ఉండే ప్రాసెస్‌లు ఆలస్యం కావచ్చు. దీంతో ఆపిల్ లోని పోషకాలు నెమ్మదిగా శరీరంలో గ్రహించబడతాయి. దాంతో మీరు ఆపిల్ తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగినా లేదా వాటిని తినడానికి ముందు నీళ్లు తాగినా.. జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. ఆపిల్ తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగితే.. దానివల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు పూర్తిగా ఉపయోగపడకుండా పోయే అవకాశం ఉంటుంది. ఆపిల్ తినేటప్పుడు మన శరీరంలో జీర్ణక్రియ సహాయకమైన ఎంజైములు విడుదల అవుతాయి. ఈ ఎంజైమ్లు మంచి జీర్ణక్రియను ప్రోత్సహించడానికి.. శరీరాన్ని శుభ్రపరచడానికి సహాయపడతాయి. అలాగే ఆపిల్ తినడం వలన శరీరానికి అవసరమైన శక్తి లభించి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఫైనల్ గా చెబుతుంది ఏమిటంటే మీరు బ్రేక్‌ఫాస్ట్ అయినా లేదా లంచ్ అయినా తర్వాత ఆపిల్ తినొచ్చు. అయితే ఆపిల్ తిన్న వెంటనే కాకుండా కనీసం అరగంట నుంచి గంట వరకూ నీళ్లు తాగకుండా ఉండటం మంచిది. ఇలా చేస్తే ఆపిల్‌లోని అన్ని పోషకాలు శరీరానికి సరిగ్గా అందుతాయి.

# ఇదేం చేస్తుందిలే అని చీప్‌గా చూసేరు



భారతదేశంలోని దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఖచ్చితంగా వెల్లుల్లి ఉంటుంది.. వెల్లుల్లిని దాదాపు అన్ని రకాల వంటలలో ఉపయోగిస్తారు. చాలా సందర్భాలలో, దీని రోజువారీ ఉపయోగం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ ఇప్పుడు వెల్లుల్లికి సంబంధించిన ఒక షాకింగ్ పరిశోధన వెలుగులోకి వచ్చింది. ఇది క్యాన్సర్ తో పోరాడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. మన వంటింట్లో ఉండే వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి భారతదేశంలోని దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో వెల్లుల్లి ఉంటుంది. ఇది వంటకాల రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది.. వెల్లుల్లి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాకుండా క్యాన్సర్‌తో పోరాడే వైద్య లక్షణాలను కూడా కలిగి ఉందని ఒక పరిశోధన పేర్కొంది. శాస్త్రవేత్తలు, పరిశోధకుల సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ అయిన రీసెర్చ్ గేట్‌లో ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం.. వెల్లుల్లిలో అనేక బయోయాక్టివ్ ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి.. వీటిలో అల్లిసిన్ కూడా కనిపిస్తుంది. అల్లిసిన్ క్యాన్సర్‌తో పోరాడే శక్తిని కలిగి ఉంది. వెల్లుల్లి ప్రయోజనాలు ఏంటి..? ఎప్పుడు తింటే మంచిది.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి. వెల్లుల్లిలో లభించే అల్లిసిన్ రోగనిరోధక శక్తిని పెంచే సమ్మేళనం. ఇది ఫ్లూ, శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పాటు అందించడటమే కాకుండా, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో వెల్లుల్లి కూడా ప్రయోజనకరంగా పరిగణించబ డుతుంది. ఇది విషాన్ని బయటకు పంపడం ద్వారా శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. దీనిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు మొటిమలు, మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. యాంటీబయాటిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన వెల్లుల్లి, బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ప్రతి ఉదయం వెల్లుల్లి తినడం వల్ల శరీరం రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. బ్యాక్టీరియా, వైరస్లు, ఫంగస్‌లను నివారిస్తుంది. వెల్లుల్లి ముక్కులోని మురికిని తొలగిస్తుంది.. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదంలో, వెల్లుల్లిని 'యాంటీ పవర్ క్యాన్సర్' అని పిలుస్తారు.

# ఆరోగ్యానికి సంజీవని!



ఈ పండులో పుష్కలంగా విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మానికి మంచి ఆరోగ్యం, మృదువుగా, కాంతి వంతంగా ఉండేలా చేస్తుంది. కివిలో వృద్ధాప్యం, ముడతలను నిరోధించే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. కివీని పచ్చిగా తినవచ్చు లేదంటే చర్మానికి పేస్ట్ గా చేసి అప్లై చేసుకోవచ్చు. చర్మాన్ని రక్షించే యాంటీ ఆక్సిడెంట్స్ కివీలో పండులో ఉన్నాయి. కివీ పండు నిద్రలేమిని పోగొడుతుంది. నిద్రపోవడానికి సహాయపడుతుంది. చాలా పండ్లలో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన పండ్లలో కివి ఒకటి. ఈ కివి పండు కొంచెం ఖరీదైనదే అయినా, ఆరోగ్యానికి చాలా మంచిది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు రోజుకు ఒక కివీని తినాలంటున్నారు నిపుణులు. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఈ ఖరీదైన పండు గుండెపోటు వంటి వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. కివి పండు తినడం వల్ల ఎముకలు బలపడతాయి. కివి పండు డెంగ్యూ జ్వరాన్ని నయం చేస్తుంది. కివీ పండులో పొటాషియం కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది స్ట్రోక్ .. టైప్-2 మధుమేహం వంటి ఇతర వ్యాధులపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. కివిలో ప్రోటీన్-కరిగిపోయే ఎంజైమ్ ఉంది, ఇది తిన్నఆహారాన్ని చాలా వేగంగా అమైనో ఆమ్లాలుగా విభజించడంలో సహాయపడుతుంది. మలబద్దకాన్ని నివారిస్తుంది. కివీ పండులోని డైటరీ ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండటానికి సహాయపడుతుంది. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు అమృతం లాంటిది. కివిలో పుష్కలంగా విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మానికి మంచి ఆరోగ్యం, మృదువుగా, కాంతి వంతంగా ఉండేలా చేస్తుంది. కివిలో వృద్ధాప్యం, ముడతలను నిరోధించే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. కివీని పచ్చిగా తినవచ్చు లేదంటే చర్మానికి పేస్ట్ గా చేసి అప్లై చేసుకోవచ్చు. చర్మాన్ని రక్షించే యాంటీ ఆక్సిడెంట్స్ కివీలో పండులో ఉన్నాయి. కివీ పండు నిద్రలేమిని పోగొడుతుంది. నిద్రపోవడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ కు కారణమయ్యే జన్యుపరమైన కారకాలను నివారిస్తుంది. కేన్సర్ రావటానికి కారణమయ్యే కారకాలతో పోరాడుతుంది. కివీ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ ను అదుపులో ఉండే లా చేస్తాయి. కంటి సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. చూపు మెరుగుపరుస్తుంది.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110